# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com



బుధవారం 01 మే 2024 02 పేజీలు


## అక్రమ ఇసుక రవాణ -వాగులను తోడేస్తున్న ఇసుకాసురులు



**లింగంపేట్ ,ఏప్రిల్ 30 ,సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండలంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఎలాంటి చర్యలు చేపడతలేరని వివిధ గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. మండలం లోని పోల్కంపేట్ షెట్పల్లి సంగారెడ్డి, పరుమల్ల, లింగంపేట్ పెద్దవాగుల నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే భూగర్భ జలాలు తగ్గిపోయి బోర్లు సరిగా నీళ్లు పోయడం లేవని ఇలానే ఇసుక అక్రమణం జరిగితే అన్ని బోర్లు ఉట్టిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాల్లో ఇసుక డంపులు ఉన్న అధికారుల ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు.అధికారులు ఇసుకాసురులపై చర్యలు తీసుకొని వాగుల నుండి ఇసుక రవాణా జరగకుండా చూడాలని అన్నారు.గ్రామాల్లో తండాలో ఉన్న ఇసుక డంపులను వేలమేయాలని కోరారు.అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం లేదు.అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు తమకు సమాచారం లేదని లింగంపేట్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య అన్నారు.అక్రమ ఇసుక రవాణా జరిగిన,ఇసుక డంపులున్న అట్టి వ్యక్తుల పై కేసులు నమోదు చేస్తూ ట్రాక్టర్లు సీజ్ చేస్తామని తెలిపారు.

## అనుమానపదస్థితిలో ఒకరు మృతి

**రామారెడ్డి ,ఏప్రిల్ 30,సూర్య మేజర్ న్యూస్ :**

అనుమానపదస్థితిలో ఒకరు మృతి చెందినట్లు ఎస్ఐ విజయ్ కొండ వెల్లడించారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పలపాడు గ్రామం, నరసరావుపేట మండలం, జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రనికి చెందిన అతను తోకల తిమోతి తండ్రి శంకర్, 30 సంవత్సరాలు కులము ఎరుకల, వృత్తి కూలి, ఇతను తన భార్యతో కలిసి నెల రోజుల క్రితం రామారెడ్డి మండలం ఇసనపల్లి గ్రామానికి బ్రతుకుతెరువు కోసం వచ్చినారు. నిన్న ఆదివారం తేదీ 28.04.2024 నాడు మృతుడు ఇంటి నుండి వెళ్లగా నిన్న రాత్రి వరకు తిరిగి రాలేడు.సోమవారం రామారెడ్డి మండలం స్కూల్ తాండ గ్రామ శివారులో రోడ్డు పక్కన మరణించి ఉండగా ఇట్టి విషయం ఫిర్యాదురాలు అయిన మృతుడి భార్య కోటేశ్వరి ఇట్టి సమాచారం అందుకున్నది. అటువైపు ఆమె కుటుంబ సభ్యులతో వెళ్లి చూడగా మృతుడు రోడ్డు పక్కన మృతి చెంది విఘ్వాత జీవిగా పడి ఉన్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు రామారెడ్డి ఎస్ఐ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్ఐ వివరించారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**బిక్కనూర్ ,ఏప్రిల్ 30 ,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు. అలాగే ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీల కోసం షేర్ నెట్, త్రాగునీటి సౌకర్యం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచినట్లు, ఉపాధి హామీ కూలీలు సరైన సమయానికి వచ్చి పనులు చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా చేపట్టవలసిన మౌలిక వసతులపై స్థానిక వివోఏ లతో సమావేశాన్ని నిర్వహించి పాఠశాలలో మౌలిక వసతులు అయిన తాగునీరు, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాధిక, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నా ఈసారి ఎలక్షన్లో మన కేట్లుంటదే...!!

### - అభ్యర్థుల విజయా అవకాశాలపై ముఖ్య నేతల అరా...??







**ఎల్లారెడ్డి ,30 ఏప్రిల్ , సూర్య మేజర్ న్యూస్**

నామినేషన్ల పర్వం ముగిసిపోయింది రాజకీయ నాయకులకు ప్రస్తుతం గెలుపు దారులను అన్వేషించడమే ప్రధాన కర్తవ్యంగా మారింది.పార్టీ ఉనికి ప్రజల్లో పట్టు వ్యతిరేకతలను సానుకూలం చేసుకోవడమే అభ్యర్థులకు ముందున్న పని.అందులో భాగంగానే నేతలు ఉపశమనం పొందేందుకు గ్రామాల్లోకి వెళ్లి వారి వారి విజయవకాశాలపై ఆరా తీస్తున్నట్లు తెలిసింది. రైతులు వ్యవసాయ కూలీలు,నిరుద్యోగులు,నూతన ఓటర్లు,కుల సంఘాలతో భేటీ అవుతూ యువతను,బీడీ కార్మికులను కలుస్తూ అభ్యర్థుల అనుచరులు అభ్యర్థుల పై వున్న ప్రజా అభిప్రాయాలను సేకరిస్తున్నారు.అన్న ఈసారి మన పార్టీకి మనకి ఎట్లుంటది మన అన్న గెలుస్తాడంటావా..?మన ఊర్ల ఎట్లున్నది మనకు గెలిపిస్తానంటావా జనం ఏమనుకుంటున్నారో అని పల్లెల్లోకి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడుతూ వివరాలు సేకరించుకుంటున్నారు .అభ్యర్థుల ప్రచారం ఒకవైపు సాగుతుండగా మరోవైపు ఆ పార్టీకి చెందిన నాయకులు ఊరి జనాన్ని కలిసి అభ్యర్థులపై ఉన్న ప్రజాభిప్రాయ సేకరణలో నిమగ్నం అవుతున్నారు.కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గం బాన్స్వాడ నియోజకవర్గంలోని మండలాలు గ్రామాలు పల్లెలలో తిరుగుతూ బిజెపి, కాంగ్రెస్ ,బారాస పార్టీల నాయకులు తమ అభ్యర్థులగెలుపు విషయంలో పోటీపడి ప్రచారం చేస్తున్నారు. ఒకవైపు సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలతో సోషల్ మీడియా దద్దరిల్లిపోతుంది. ఒకరి పార్టీపై ఇంకో పార్టీ సోషల్ మీడియాలో బురద జల్లుకుంటున్నారు. నామినేషన్ల ఘట్టం ముగియడంతో బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ,కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షిట్ కార్ .బారాస పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌లు నియోజకవర్గాల్లోని ఆయా మండలాలకు తిరుగుతూ సమావేశాలు పెడుతూ ప్రచారం కొనసాగిస్తున్నారు.ప్రచార పర్వాన్ని రూపొందించుకుంటూనే గ్రామాల్లో పలుకుబడి కలిగిన వ్యక్తులను మంచిగా చేసుకునే ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారు. అందులో భాగంగానే ఆయా పార్టీలకు చెందిన పార్టీల కండువాల పండుగ మొదలుపెట్టింది.ఇంకా కండువా పండుగ నడుస్తూనే ఉంటుంది. ఆయా మండల గ్రామాల్లో పలుకుబడి గల వ్యక్తులను టార్గెట్ చేసుకొని తమ వైపు తిప్పుకొని పనిలో బిజీగా ఉన్నారు. గ్రామ ప్రజలను మలుపుకునేందుకు ధన, మధ్యమ్ తో ప్రలోభాలను ఏరచూపేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు ప్రచార పర్వాన్ని రూపొందించుకుంటూనే మరోవైపు వారి అనుచరులు ఎన్నికల వాతావరణాన్ని అంచనా వేసుకునే పనిలో మునిగిపోతున్నారు. అభ్యర్థులు ప్రచారం కోసం గ్రామాల్లోకి వెళ్లి ఇంటింటా ప్రచారం చేపడుతూనే వారికున్న ప్రజాభిప్రాయాన్ని సేకరించుకుంటున్నారు. మరో 15 రోజులు గడువు ఉన్నందున ఆరాటపడుతున్నారు. గెలుపు దిశగా పరుగులు పెట్టేందుకు అన్ని రకాల శక్తి యుక్తులను ప్రదర్శించుకుంటున్నారు. ధనం,మద్యం సైతం అందించేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.పార్లమెంట్ సెగ్మెంట్లో ఎక్కడ కూడా వారికి ప్రతికూల వాతావరణం చోటు చేసుకోకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నారు.ప్రజలకు చేరువ అయ్యేందుకు కావాల్సిన పద్ధతిని అవలంబిస్తున్నారు.గెలుపు విషయంలో ఎవరి ధీమా వారిది అన్నట్లుగా నేతలు వ్యవహరిస్తున్నారు.కార్యకర్తలు అంచనాల్లో బిజీగా కనిపిస్తున్నారు. ప్రజలు ఎవరి పక్షాన నిలుస్తారు అన్నది నాయకులకు ముందున్న సందిగ్ధం అట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం అభ్యర్థుల కర్తవ్యం. అందుకోసం నాయకులు ఏం చేయాలో ఏమి ఇవ్వాలో ఎలా అందించాలి అన్న అంశాలపై రహస్య సమావేశాలు నిర్వహించుకుంటున్నారు.జహీరాబాద్ పార్లమెంట్లో పాగా వేసేందుకు వ్యూహాత్మక ధోరణి అవలంబిస్తున్నారు. అధికార పార్టీ ఆరు గ్యారెంటీలను నెరవేర్చలేదని కోపంతో కాంగ్రెస్ పార్టీ పై ప్రజల వ్యతిరేకత ఉండడంతో .వ్యతిరేకతను పోగొట్టడానికి అనేక రకాల వాగ్దానాలు ఇస్తున్నారు. నియోజకవర్గంలో బిజెపి తన అనుబంధ సంస్థలతో నిశ్శబ్ద విప్లవం చేస్తుంది. బారాస కూడా ప్రచారాన్ని హోరెత్తించకుండా గుట్టుగా గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ బిజెపి నేతలపై దుమ్ము ఎత్తిపోస్తూ ప్రజా మద్దతును కోరుతున్నారు.అధికార పార్టీపై వ్యతిరేకతను కల్పించేందుకు గ్రామ గ్రామాన ప్రసంగాలతో హోరెత్తిస్తున్నారు ఈ మూడు ముక్కలాటలో ప్రజలు ఎవరి పక్షాన నిలిచి గెలుపును అందిస్తారో అన్నది ఇక్కడ చర్చావిషయంగా మారింది.

## వర్తక వ్యాపార సంఘ ప్రతినిధులతో సమావేశమైన ఎమ్మెల్యే లక్ష్మికాంతరావు

**జుక్కల్,ఏప్రిల్ 30,సూర్య మేజర్ న్యూస్, :**

జుక్కల్ నియోజకవర్గం జుక్కల్ మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు వివిధ వర్తక వ్యాపార సంఘ ప్రతినిధులతో వమావేశమై వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, జుక్కల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్, కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఖలిక్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## జహీరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం
### - జడ్పీటీసి శ్రీలత సంతోష్ రెడ్డి

**లింగంపేట్ 30 సూర్య,మేజర్ న్యూస్**

అమ్మల్లాంటి కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చాలని లింగంపేట్ జడ్పీటీసి శ్రీలత సంతోష్ రెడ్డి అన్నారు.లింగంపేట్ మండలంలో కోర్పోల్,నాగారం గ్రామంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు మంగళవారం పార్టీ నాయకులు కార్యకర్తలతో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మారం చేసారు.కాంగ్రెస్



ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కర్ కు ఓటు వేయాలని ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించారు. జహీరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగుర వేయడం కాయమన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీబీ పాటిల్ గ్రామాల్లోకి రాకుండా అభివృద్ధి చేయని బీబీ పాటిల్ కు బైబై చెప్పి కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందించాలన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి కూలీలతో కలిసి ఎండలో ఉపాధి పనులు చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిపిసిసి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయోద్దిన్,లింగం పేట్ మండల వర్కింగ్ ప్రెడ్డెంట్ దశరథ్,కాంగ్రెస్ నాయకులు జొన్నల రాజు,వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి,ఎల్లారెడ్డి ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ సిద్ద రాంరెడ్డి ,కాంగ్రెస్ నాయకులు గుర్రం కిష్టయ్య, సాయిలు, లక్ష్మారెడ్డి,రాజశేఖర్,దత్తు,నాగరాజు,అఫ్రోజ్, ఫతీయోద్దిన్, శ్రీనివాస్, వాసీమ్, ఇర్ఫాన్,రాజమౌళి, ఏగొండ, లింగం రవి, పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**సదాశివనగర్ ,ఏప్రిల్ 30 ,సూర్య మేజర్ న్యూస్**

ఇన్స్ ఫైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాల్వంచ గ్రామంలో ఉపాది హామీ




కూలీలలకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ గ్రామంలో ఓటుహక్కు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరూ తమ విదిగా పోలింగ్ రోజు వోటు హక్కు వినియోగించుకోవాలని గ్రామంలో 100 శాతం ఓటు హక్కు వినియోగించుకునేల ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. చైతన్యశీలురైన ఓటర్లే ప్రజాస్వామ్యానికి మూలస్తంబాలు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని సూచించారు. యువత విద్యార్థులు,ప్రజలు ఓటరు మహాశయులు నిస్తేజం వీడి ఓటింగ్ రోజు వంద శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు భావిభారత నిర్మాణంలో ఓటర్లదే నిర్ణయాత్మక పాత్ర ఓటర్లు చైతన్యవంతులు అయి ప్రజాస్వామ్య పరిరక్షణలో మనం అందరం పాలుపంచుకోవాలని తెలిపారు అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు నరేష్ , ఐ.ఎస్.ఆర్.డి వాలంటీర్ హరీష్,ఉపాది హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**బిక్కనూర్ ,ఏప్రిల్ 30 ,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు. అలాగే ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీల కోసం షేర్ నెట్, త్రాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచినట్లు, ఉపాధి హామీ కూలీలు సరైన సమయానికి వచ్చి పనులు చేయాలని సూచించారు.అనంతరం గ్రామంలో ఉన్న పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా చేపట్టవలసిన మౌలిక వసతులపై స్థానిక వివోఏలతో సమావేశాన్ని నిర్వహించి పాఠశాలలో మౌలిక వసతులు అయిన తాగునీరు,విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాధిక, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## 45 డిగ్రీల ఉష్ణోగ్రత కు చేరుకున్న మండే ఎండలు
### - ఆఫ్ సెంచరీ కి చేరుకో వచ్చట...??
### - ఎండలకు జంకని నాయకుడు చింతల శంకర్..!




**కామారెడ్డి ప్రతినిధి,ఏప్రిల్30, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచి కొడుతున్నాయి ఉదయం నుంచి బాలభానుడు నిప్పులు కురిపిస్తున్నాడు మధ్యాహ్నానికి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతున్నాయి ఎండలతో జనం బయటకు రావాలంటే జంకుతున్నారు.మండే ఎండల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహిస్తున్నారు.ఎన్నికల అధికారులు అయా పార్టీల నాయకులు కార్యకర్తలు అహర్నిశలు ఎండనక వాననక తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు.అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు చింతల శంకర్ నేత ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువాతో ప్రచండ బానుడి తాపానికి లెక్క చెయ్యకుండా నాయకులను వెంట బెట్టు కొని ఇంటింటికి తిరుగుతూ తమ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కార్‌ను గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు .ఆయన వెంట మైశాని సంగా గౌడ్ తాడ్వాయి సాయిలు రాములు రాజయ్య రాజేందర్ హనుమంతు కార్య కర్తలతో జెండాలు పాంప్లెంట్లు చేత పట్టుకొని మండే ఎండలను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి షాప్ షాప్‌కు తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు.గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి కామారెడ్డి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదు అవుతున్నాయి.ఉత్తర తెలంగాణతో పాటు దక్షిణ తెలంగాణ జిల్లాలలో ఎండలు తీవ్రంగా ఉన్నాయి.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్ మొదటి వారం నుండి ఎండలు తీవ్రత అసాధారణంగా పెరిగింది.సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలకు పైగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వచ్చే మే నెలలో రికార్డు స్థాయిలో 45 డిగ్రీల నుంచి 50 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. 50 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు ఉంటే ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే ఒళ్ళు గగ్గురుపాడు కలిగిస్తుంది.మాడు పగిలేలా ఎండలకు జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.మరోవైపు రాగల ఐదు రోజుల్లో వేడి తేమ వాతావరన్న పరిస్థితులు ఉంటాయని అదే సమయంలో వడగాలులు కూడా వీస్తాయని వాతావరణ కేంద్రం అదే పనిగా హెచ్చరిస్తుంది.కామారెడ్డి,బాన్సువాడ,ఎల్లారెడ్డి,మెదక్ ప్రాంతాల్లో ఇప్పటికే 44 డిగ్రీల నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత చూపిస్తుంది. గత పదేళ్లలో ఏప్రిల్ నెల చివరి వారం వరకు ఇంత ఎండలు చూడలేదని పలువురు అంటున్నారు.

## డాక్టర్ రవీంద్ర మోహన్...సూచనలు
### - ఇంటి నుండి బయటకు వెళ్తున్నారా..!
### అయితే బి కేర్ ఫుల్..?

అత్యవసరమైతే ఇంటి నుంచి కాలు బయట పెట్టండి ఎందుకంటే రాష్ట్రంలోని వాతావరణ అధికారులు ప్రమాద హెచ్చరికలు కూడా జారీ చేశారు. మరో ఐదు రోజుల పాటు ఎండలు మండిపోతాయని వారం పాటు తీవ్రమైన వడ గాలులు విస్తాయని,రాబోయే రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తుంది.తీవ్రమైన ఎండలు వడగాలుల నేపథ్యంలో వృద్ధులు ,గర్భిణులు ,బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్యుడు డాక్టర్ రవీంద్ర మోహన్ తెలిపారు. అత్యవసరమైతే గొడుగుతో రావలని కోరారు. వీలైనంతవరకు ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంట్లోనే ఉండాలని తెలియజేస్తున్నారు. వృద్ధులు, పిల్లలు ,విధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రవీంద్ర మోహన్ తెలిపారు .వీలైనంతవరకు ఓ అర్ స్.ప్యాకిట్ లు. మజ్జిగ.కొబ్బరి నీరు , చలువచేసి ద్రవపదార్థాలు తీసుకోవాలని తెలియజేశారు. ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.



### మండల కేంద్రంలో
## పది పరీక్షల్లో ప్రైవేటు పాఠశాలల హవా

**బిక్కనూర్ ,ఏప్రిల్ 30 సూర్య మేజర్ న్యూస్:**

10వ తరగతి పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. గత ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షల్లో ప్రైవేటు పాఠశాలలు సత్తా చాటాయి. మండల కేంద్రంలో ఉన్న మూడు ప్రైవేటు పాఠశాలలలో 100% ఉత్తీర్ణత సాధించారు. స్థానిక సిద్ధార్థ విద్యాలయ విద్యార్థిని రింక్వీత 9.8 జిపిఏ సాధించి పట్టణ టాపర్‌గా నిలిచింది. అలాగే విజ్ఞాన్ హై స్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు 9.7



జిపిఏ సాధించగా, శ్రీ చైతన్య విద్యా నికేతన్ విద్యార్థులు 9.3 జిపిఏ సాధించి మరోసారి ప్రైవేటు పాఠశాలలు సత్తా చాటాయి. మండల కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించారని, గత 14 సంవత్సరాలుగా 100% ఉత్తీర్ణత సాధిస్తున్న ఏకైక పాఠశాల శ్రీ చైతన్య పాఠశాల అని శ్రీ చైతన్య విద్యా నికేతన్ కలర్స్పాండెంట్ బూర్ల రేణు కుమార్ తెలిపారు. అలాగే విజ్ఞాన్ విద్యార్థులు ఎప్పటిలాగే మండల కేంద్రంలో టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజయ భాస్కర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. మండల కేంద్రంలోని మరో పాఠశాల సిద్ధార్థ విద్యాలయ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మాత్రం ఉత్తీర్ణత శాతం తగ్గింది.

## ఉపాధి హామీ కూలీలకు ఉపశమన చర్యలు



**బిక్కనూర్ ఏప్రిల్ 30 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద ఉపాధి హామీ కూలీలకు అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు గ్రామ పంచాయితీ కార్యదర్శి గుడిసె బాబు చెప్పారు. మంగళవారం గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు అవసరమైన త్రాగునీటితో పాటు, వడదెబ్బ నివారణకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కూలీలకు ఎండ తగలకుండా పనిచేసే చోట కూలింగ్ కవర్లు కప్పి పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు అమ్మ ఫౌండేషన్ చేయూత

**బిక్కనూర్ ,ఏప్రిల్ 30 ,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన బండారి మైసయ్య రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం మృతుని కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆపత్కాలంలో తమను ఆదుకున్న అమ్మ ఫౌండేషన్ సభ్యులకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అమ్మ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ నిరుపేదలకు తమ వంతుగా ఆర్థిక సహాయం చేస్తామని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే అమ్మ ఫౌండేషన్ ధ్యేయమని సభ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

